# ఇంటి ముంగిట దీపాలను వెలిగించండి

కార్తీక మాసంలో దీపారాధనకు ప్రత్యేక విశిష్టత ఉంది. అదీ కార్తీక సోమవారంలో మహిళలు వ్రతముండి ఆ రోజు సాయంత్రమున గృహంలో దీపాలను వెలిగిస్తే చిరకాల సౌభాగ్యంతో వర్ధిల్లుతారని విశ్వాసం. పెళ్లికాని యువతులు సుగుణమైన భర్త లభించాలని కోరుకుంటూ కార్తీక సోమవారాల్లో సాయంత్రం పూటన దీపాలను వెలిగిస్తే... శీఘ్రమే మాంగల్యబలం చేకూరుతుంది.

ఏ ఇంటి ముందు దీపాలు సమృద్ధిగా వెలుగుతాయో... ఆ ఇంట శ్రీ మహాలక్ష్మీ ప్రవేశిస్తుందని నమ్మకం. అందుచేత శివపరమాత్మకు ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో దీపాలను వెలిగిస్తే... అష్టైశ్వర్యాలు చేకూరుతాయి. కార్తీక మాస సోమవారాల్లో మాత్రమే కాకుండా... మాసమంతటా సంధ్యాకాలమందు లక్ష్మీస్వరూపమైన తులసి కోట ముందు తొలుత దీపాలు వెలిగించి...

"**చతుర్భుజాం చంద్రరూపా మిందిరా మిందు శీతలామ్**
**ఆహ్లాద జననీం పుష్టిం శివాం శివకరీం సతీమ్**" 2

అని ధ్యానించి... పూజగదిలోనూ... ఇంటి ముంగిట దీపాలను వెలిగిస్తే పాపాలన్నీ తొలగిపోతాయి. అంతేకాకుండా... సర్వ సంపన్నులవుతారని నమ్మకం.